విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 15 జనవరి 2024 8 పేజీలు

సంబరాల సంక్రాంతి

- ఉత్సాహంగా భోగి మంటలు
- ఊరు వాడా సాంస్కృతిక కార్యక్రమాలు
- పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు
- పట్టణాల నుంచి పల్లెలకు చేరుకున్న ఉద్యోగ, వ్యాపార ఇతర వర్గాల ప్రజలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : తెలుగు ప్రజలు ప్రతిష్టాత్మకంగా జరుపుకునే సంక్రాంతి పండుగ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు. ఆదివారం వేకువజామున భోగి మంటలు వేసి కుటుంబ సమేతంగా అందరూ పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ప్రజా ప్రతినిధులు తమ ఇళ్ల వద్ద కుటుంబ సమేతంగా భోగిమంటలు వేశారు. వామపక్ష నేతలైతే భోగిమంటల్లో భూ యాజమాన్య హక్కు చట్టం జీవో ప్రతులను మంటల్లో వేసి దహనం చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ ప్రాంతాలతో పాటు పల్లెల్లో క్రీడా, సాంస్కృతి కార్యక్రమాలు జోరుగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఎడ్లబండి పోటీలు, ముగ్గుల పోటీలు, క్రికెట్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఊరిలో ఏదో ఒక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు, వ్యాపారులు వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వెళ్లిన వసల కూలీలు సైతం వారి స్వగ్రామాలకు చేరుకొని కుటుంబ సమేతంగా పండుగను జరుపుకుంటున్నారు. కోడి పందాలు విస్తృతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే చట్ట ప్రకారం కోడి పందాలు మిగతా 2 లో ...

బరి తెగింపు

- జోరుగా కోడి పందేలు
- పోలీసుల ఆదేశాలు బేఖాతర్
- అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో బరులు ఏర్పాటు
- రూ.కోట్లలో కోడి పందేలు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : హైకోర్టు ఆదేశాలు పోలీసులు హెచ్చరికలు చేసినా పందెపురాయుళ్లు బరి తెగించారు. సంక్రాంతి పండుగ ముసుగులో జోరుగా కోడి పందేలు,జూదాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని వేమూరు,రేపల్లె నియోజకవర్గ పరిధిలో కీలక ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతల ఆద్వర్యంలో కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. కోడి పందేలకు ధీటుగా బరుల వద్ద జూద క్రీడలను నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందెలు నిర్వహించరాదని పోలీసులు చేసిన హెచ్చరికలు లెక్క చేయలేదు. పందెపురాయుళ్లపై ముందస్తు బైండోవర్ కేసులు నమోదు చేసినా అవేమీ మాకు లెక్కలేదంటూ కోడిపుంజు కాలుకు కత్తి కట్టి పందెం కాశారు. జిల్లాలోని వేమూరు నియోజకవర్గంలో భట్టిప్రోలు, కొల్లూరు రేపల్లె నియోజకవర్గ పరిధిలో నిజాంపట్నం, రేపల్లె మండలాల్లోని పంట పోలాల్లో, రియల్ ఎస్టేట్ వెంచర్లలో కోడి పందాల బరులు భారీ స్థాయిలో ఏర్పాటు చేసి కోట్లలో పందాలు నిర్వహించారు. కాసే పందెంను బట్టి బరులు ఏర్పాటు చేసి చేశారు. చిన్న బరులు వద్ద వేలల్లో , పెద్ద బరుల వద్ద లక్షల్లో పందెంలు కాయాలనే నిబంధనలు సైతం పందెం నిర్వహకులు పెట్టారు. వేమూరు రేపల్లె నియోజకవర్గాల్లో ఉన్న హోటళ్లు మొత్తం పందెంరాయుళ్లతో నిండిపోయాయి. వీఐపీ గ్యాలరీలతో పాటు సందర్శకుల గ్యాలరీలను కొన్నిచోట్ల ప్రత్యేకంగా ఏర్పాటు మిగతా 2 లో ...

టీడీపీ హయాంలోనే బీసీ ఎస్సీల సంక్షేమం

టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం హయాంలోనే బీసీ ఎస్సీల సంక్షేమం సాధ్యమని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజలకు వివరించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, కొంగలవీడు గ్రామంలో పర్యటించిన అశోక్‌రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యాని ఫెస్టోలోని అంశాలను ప్రజలకు మహిళలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వెనుక బడిన వర్గాలను దోచుకుంటూ అరాచక పాలన చేస్తున్నాడని, అన్నీ వర్గాల సంక్షేమం టీడీపీ జనసేనలతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ చంద్రబాబుకి మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి జడ్పీటీసీ బుడత మధుసూదన్ యాదవ్ కొంగలవీడు సర్పంచ్ పందనబోయిన లక్ష్మీ ప్రసన్న భూపాల్ యాదవ్ పవన్ రెడ్డి జి.యం. వలి స్వామిరంగారెడ్డి రఘునాథరెడ్డి విష్ణువర్ధన్ యాదవ్ పాశం లక్ష్మమ్మ రాముడు రమేష్ పిచ్చయ్య బాలకృష్ణ వంశీరెడ్డి సుంకన్న వెంకటయ్య సుబ్బారాయుడు నాగూర్ శేఖర్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షానేష వలి బిల్లా రమేష్ యాదవ్ ముండ్లపాడు మాజీ సర్పంచ్ శేషగిరి చిలకల రమణ బాబాయ్ ప్రభాకర్ పందిటి రజని బాబు గుర్రం దానియేలు ఇజ్రాయిల్ చిన్న జానీ చంటి ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సంబరాల సంక్రాంతి

(మొదటిపేజీతరువాయి)

నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి మలిక గర్గ్ హెచ్చరించినప్పటికీ అక్కడక్కడ కోడి పందాల నిర్వహణ జరుగుతూనే ఉన్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు కూడా పలు క్రీడా కార్యక్రమాలకు సాంస్కృతిక కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ పోటీలను కూడా ప్రోత్సహిస్తున్నారు. పలు చోట్ల ప్రజా ప్రతినిధులు మన్ననలు పొందేందుకు కృషి చేస్తున్నారు. మరోపక్క ఆయా ఎమ్మెల్యేలు, ఆయా పార్టీల ఇన్‌చార్జిలు వారి క్యాంప్ కార్యాలయాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తలకు, ముఖ్య నేతలకు విందు భోజనాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

బరి తెగింపు

(మొదటిపేజీతరువాయి)

చేశారు. బరుల వద్ద స్టాల్స్ ఏర్పాటుకు ధరలు నిర్ణయించి వేలంపాట పెట్టారు.

– కోడి పందాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు గతంలో ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేసి తీరాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తగిన చర్యలు తీసుకోవాలని తీర్పు చెప్పింది. జంతు నిరోధక, జూద నిరోధక చట్టాలను అమలు చేసి తీరాలని తేల్చి చెప్పింది. తమ ఆదేశాలను పట్టించుకోకపోతే, చర్యలు తీసుకొని సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. అయినా అవేమీ తమకు వినపడవు కనపడవు అన్నట్లు పందెంరాయుళ్లు అధికార పార్టీ అండ చూసుకుని రెచ్చిపోయారు.

– వేమూరు,రేపల్లె నియోజకవర్గాలకు చెందిన అధికార పార్టీ కీలక నేతలు వారి బంధువులు ఆధ్వర్యంలో కోడి పందెం జూదం క్రీడలు జరుగుతున్నారు. కొన్ని బరుల వద్ద మద్యం విచ్చలవిడిగా వారికి నచ్చిన ధరకు అమ్ముతున్నారు. దీంతో పాటు గుండాట, జూదం క్రీడలు జోరుగా వారి పర్యవేక్షణలో సాగుతున్నాయి. బరుల వద్ద నిర్వాహకులు బరితెగించి మరీ దాడులకు సైతం పాల్పడుతున్నారు. సంప్రదాయ ముసుగుల అధికార పార్టీ నేతల అనుచరులు రెచ్చిపోతున్నారు. తమకు అడ్డు వచ్చేదేవరు ఎదురొచ్చే దెవరూ అంటూ అడ్డగోలుగా ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. సాంప్రదాయ ముసుగులో జరుగుతున్న జూదం క్రీడలను నివారించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది.

ప్రజల గొంతు నొక్కుతున్న ప్రభుత్వం

- తక్షణమే భూ యాజమాన్య జీవోను రద్దు చేయాలి
- జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి తగులబెట్టిన వామపక్ష నేతలు
- ఎక్కడికక్కడ నిరసనలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రజల గొంతు నొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్యం హక్కు చట్టం జీవోను తీసుకొచ్చిందని ఆ జీవోను తక్షణమే రద్దు చేయాలంటూ జీవో ప్రతులను వామపక్షాల ఆధ్వర్యంలో భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. రాష్ట్రంలో భూమి హక్కు కలిగిన వారి వద్ద నుంచి భూములను కాజేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం రకరకాల జీవోలను తీసుకొస్తుందని వామపక్ష నేతలు ఆందోళనలు వ్యక్తం చేశారు. భూ యాజమాన్య చట్టం హక్కు వలన పేదల భూములన్నీ ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్లాయని అవసరానికి అమ్ముకోవాలన్నా అవకాశం ఉండే పరిస్థితి ఉండదని సీపీఐ నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆజీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఆ జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. ప్రభుత్వం ప్రజల పక్షాన పనిచేయాల్సింది పోయి ప్రజల ఆస్తులను కాజేసే తరహాలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నేతలు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా ప్రజలకు హాని కలిగే ఆ జీవోను రద్దు చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ప్రకాశం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి సింగరకొండ పేర్కొన్నారు. అన్ని మండల కేంద్రాల్లో తెల్లవారుజామున జీవో ప్రతులను దగ్ధం చేశారు. ప్రభుత్వ తీరుపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో మూడు నెలల్లో దిగిపోయే ఈ ప్రభుత్వ జీవోలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రజా వ్యతిరేక జీవోలు వెంటనే రద్దు చేయాలి

- సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ
- అంబేద్కర్ సర్కిల్ జీవో ప్రతులు దగ్ధం

విశాలాంధ్ర - బాపట్ల : అన్నదాతలను నట్టేట ముంచే ప్రభుత్వ జీవో నెంబర్ 27 రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. పట్టణంలోని జమ్ములపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ నేతలతో కలిసి జీవో ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ జీవో నెంబర్.27 లోప భూయిష్టంగా ఉందని ఈ చట్టం వల్లన స్థిరాస్తులు కలిగిన వారు, అమాయక రైతాంగం తీవ్రంగా నష్టపోతారన్నారు. రెవెన్యూ రీ సర్వే కూడా సమగ్రంగా జరగకపోవడం వల్ల సమస్యలు ఎక్కువవుతాయన్నారు. ఇప్పటికే అవినీతి రెవెన్యూ యంత్రాంగంతో అనేక భూ సమస్యలు వస్తుంటే మళ్లీ భూ సమస్యలను పనికిమాలిన చట్టాలతో రెవెన్యూ అధికారులు చేతులో పెట్టడం సరైంది కాదన్నారు. జీ.వో 27 చట్టం వల్ల రైతాంగం, అమాయక మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. రైతాంగానికి కీడు కలిగించే అత్యంత దుర్మార్గమైన చట్టం అన్నారు. కన్న తల్లిదండ్రులు కొడుకులకు కూతుర్లకు కానుక ఇవ్వాలన్న రిజిస్ట్రేషన్ చేయాలన్నా మండల అధికారి ప్రమేయం లేకుండా చేయలేని దుర్మార్గమైన చట్టం అన్నారు. ప్రజల చ3భూమిని కబ్జా చేస్తే దానిపై కేసు పెట్టాలన్న కోర్టుకు వెళ్లాలన్నా సర్టిపై చేయాల్సిన అవసరాన్ని తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామన్నారు. హైకోర్టులో లాయర్ల సహాయం లేకుండానే డైరెక్ట్ గా కేసు వేయాలంటే ప్రజలు ఎంత ఇబ్బందికి గురవుతారో ఎన్ని కిలోమీటర్లు ప్రయాణం చేసి ఆర్థిక భారంతో ఉంటుందో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉందని కోట్లు జడ్జీలను ఎక్కువ మందిని నియమించకుండా ఒక్క అధికారి వల్లే ఏమి పరిష్కారం అవుతుందని దుయ్యబట్టారు. భారతదేశ వ్యాప్తంగా నాలుగు కోట్ల కేసులు పెండింగ్లో ఉన్న పరిష్కారం ఉంచలేని జిల్లా మొత్తం మీద ఒక అధికారి ఏ విధంగా పరిష్కరిస్తాడని ప్రశ్నించారు. భూమి హక్కు చట్టాన్ని రద్దు చేయకపోతే భోగిమంటల్లో దగ్ధం చేసిన భూమి హక్కు చట్టం ప్రతులు లాగా 2024 ఎలక్షన్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలందరూ దగ్ధం చేస్తారని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే జీవో 27 రద్దు చేయాలని, తాత్కాలిక హైకోర్టు స్టే ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు జెబీ శ్రీధర్, నియోజకవర్గం కార్యదర్శి దుండి కనకా రెడ్డి, మామిడి బత్తుల గని,శ్రీను, యేసు రత్నం, సుబ్బారెడ్డి, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయంగా భోగి వేడుకలు

విశాలాంధ్ర-తాళ్లూరు : తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి రీత్యా జరుపుకునే ప్రధాన పండుగ సంక్రాంతిని పురస్కరించుకొని ఆదివారం మొదటి రోజు భోగి పండుగను మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. వేకువ జాము నుండే ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఇంటి ముంగిట భారీ స్థాయిలో భోగి మంటలు ఏర్పాటు చేశారు. చిన్న, పెద్ద, యువత, మహిళల కేరింతల నడుమ భోగి మంటలు వేయడంతో పాటు తమ ఇళ్లలోని పనికిరాని పాత వస్తువులను సైతం మంటల్లో వేసి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ సాంప్రదాయ బద్ధంగా పండుగను నిర్వహించారు. ప్రతి ఇంటి ముంగిట మహిళలు భారీ స్థాయిలో గొబ్బెమ్మలతో కూడిన రంగవల్లికలు దిద్ది భోగి పండుగ ఆనందానికి ప్రతీకగా నిలిచారు. అయితే గతంలో పది రోజుల నుండి సంక్రాంతి శోభతో నిండుకొనే గ్రామాలలో నేడు కొంత సంక్రాంతి కళ తగ్గినట్లుగా అనిపించింది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు, ఇతర వస్తువుల ధరలు పెరగడంతో ఏదో నామమాత్రంగా సాంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహించడమే కానీ యువత ఆనందోత్సవాలు, కొత్తగా పెళ్లయిన జంటలు, అల్లుళ్ల కేరింతలు ఎక్కడ మచ్చుకు కూడా కనిపించక పోవడం విశేషం. పెరిగిన ధరలు, భారీ ఖర్చుతో కూడుకున్న జీవితాల నడుమ నామమాత్రంగా భోగి పండుగ తన ఉనికిని చాటుకుంది.

కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యలు తీరాలంటే 'ఉగ్ర' గెలవాలి

విశాలాంధ్ర-పామూరు : పల్లె పిలుస్తుంది రా.. కదలిరా కార్యక్రమం భాగంగా సంక్రాంతి సందర్భంగా ఆదివారం భోగి మంటల్లో కనిగిరి నియోజకవర్గంలో నీటి, ఫ్లోరైడ్ సమస్యలు పేపర్ క్లిప్పింగ్స్ బొట్లగూడూరు, కంబాలదిన్నె మోపాడు పామూరు తదితర గ్రామాలలో సమస్యలతో కూడిన పేపర్ క్లిప్పింగ్స్‌ను భోగిమంటలలో దగ్ధం చేసి తెలుగుదేశం కార్యకర్తలు తమ నిరసనను తెలియజేశారు. మండల టిడిపి అధ్యక్షులు వారి వెంకటేశ్వర్లు బొల్లా నరసింహారావు చౌదరి లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజా కంటక విధానాలతో ప్రజలను దగా చేస్తున్నదని విమర్శించారు. ప్రజా వ్యతిరేక జీ. ఓ లు తీసుకువచ్చి ప్రజలకి సమస్యలను తీస్తున్నారని అన్నారు, భూమి హక్కు చట్టం వలన ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. అందుకే మేధావులు లాయర్స్ రైతు సంఘాలు ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ జీవో ప్రతులను భోగి మంటలో దగ్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, దేవరపు మాల్యాద్రి, ఏ. శ్రీనివాస్, కే. లక్ష్మణ్, సి. రఘు, కే. మధు, సాయి కిరణ్,సి. వెంకటేశ్వర్లు, కోటిపాటి నరేష్ ప్రజలు, కార్యకర్తలు పాలొగొన్నారు.

వెలిగండ్ల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : సంక్రాంతి పండగ ప్రజలలో కొత్త ఆశలను రేకెత్తించి ఈ సంవత్సర కాలం పాటు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు మండల తెలుగుదేశం నాయకులు కొండు విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ పండుగ ప్రతి కుటుంబంలో భోగభాగ్యాలను సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. తెలుగు ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే ఈ పండగ ప్రజలకు శాంతి, సౌభ్రతత్వం కలగాలని ఆయన కోరారు.

ఇంటింటా కొత్త కాంతులు వెల్లివిరియాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండల ప్రజలకు జేసిఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి సంక్రాంతి కనుమ పండుగలను ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందోత్సవాలమధ్య ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఇంటింటా కొత్త కాంతులు వెల్లివిరియాలని సంక్రాంతి ప్రజల జీవితాల మార్పునకు నాంది పలకాలని ఆకాంక్షించారు. భోగి భోగభాగ్యాలను సంక్రాంతి సుఖసంతోషాలను కనుమ కమ్మని అనుభూతులను మీకు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం ఎర్రగుంట్ల సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం ఎస్సై సుబ్బరాజు ఆధ్వర్యంలో నాటు సారా తయారు చేసేందుకు సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లం ఊటను ఎస్సై సుబ్బరాజు గుర్తించి ధ్వంసం చేశారు. నాటు సారా తయారు చేస్తున్నారన్న సమాచారంతో సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతాలకు చేరుకున్న ఎస్సై సుబ్బరాజు నాటు సారా తయారు చేసేందుకు సిద్ధంగా ఉంచిన బెల్లం కొట్టను గుర్తించారు అనంతరం సిబ్బందితో కలిసి ధ్వంసం చేశారు.

కనిగిరి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్ఎంపాడు ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి "భోగి "సంక్రాంతి" కనుము" పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ తమ కుటుంబాలు సుఖ సంతోషాలతో గడపాలని అదేవిధంగా రానున్న రోజులన్నీ ఎవరికి వారే తమ కార్యక్రమాలలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ కార్యాలయంలో భోగి పండుగ

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భోగి మంటలు వైభవంగా జరిగాయి.వైసీపీ ప్రభుత్వ జీవోలు, టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ పై నమోదైన ఎఫ్ఐఆర్ లను బోగీ మంటల్లో వేసి నిరసన టీడీపీ శ్రేణులు నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కష్టనష్టాలు తొలగి సిరిసంపదలు, ఆయురారోగ్య ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని కొరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని భాస్కర్ రెడ్డి, జకరయ్య, షరీఫ్ గండికోట రమేష్, కోట సురేష్ బాబు, కాటం అరుణమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలను గౌరవించాలి

మానవతా సేవ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-మార్కాపురం : భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ మరో వైపు నైతిక విలువలు, సత్ప్రవర్తనతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న మానవతా సేవా సంస్థలో సభ్యులుగా ఉండడం మన అందరి అదృష్టంగా భావించాలని ఆ సంస్థ పట్టణ శాఖ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పట్టణంలోని నాయుడు బజారులో మహిళలకు ముగ్గుల పోటీల నిర్వహించటం జరిగింది. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలను ఇప్పటివరకు చేపట్టడం జరిగిందని, అయితే ముగ్గుల పోటీలను ప్రధమంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. మానవతా సేవా సంస్థ కన్వీనర్ గుంటక వనజాక్షి మాటా్లడుతూ పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు మంచి స్పందన లభించిందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటూ ఉన్నత స్థానానికి చేరుకుంటున్నారని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో సీనియర్ విభాగంలో కే. సుభాషిని ప్రథమ బహుమతి, కే. మంజుల ద్వితీయ, నాగమణి తృతీయ, జూనియర్ విభాగంలో వైరాగిణి ప్రథమ, కె.త్రివేణి ద్వితీయ,డి కీర్తి తృతీయ బహుమతులను సాధించారు. ఈ పోటీలలో విజేతలైన వారికి ప్రథమ బహుమతి క్రింద రూ 10 వేల విలువచేసే రెండు పట్టు చీరలను న్యూ కమల గ్రాండ్, కమల సిల్క్ అండ్ శారీస్ పెనుగొండ కేశవరావు, పెనుగొండ నరసింహ రావులు, ద్వితీయ బహుమతులను సెవెన్ హిల్స్ అధినేత తాటిపర్తి చెన్నారెడ్డి, సత్య సిల్క్ షాప్, తృతీయ బహుమతలను వైష్ణవి సిల్క్ బచు భారతి, జయశ్రీ శిల్క్ అండ్ టెక్స్‌టైల్ ఎస్ దుర్గా ప్రసాద్,జివి రాంబాబులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవ సంస్థ సెక్రటరీ గుంటక చెన్నారెడ్డి సభ్యులు ఆర్కేజీ నరసింహం, ఓం సాయి వికాస్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎలిశెట్టి చలమయ్య ఎస్‌వి కే పి డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బి. డేవిడ్ స్టోన్,శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాల అధినేత జి. రత్నంశెట్టి పాల్గొన్నారు.

భూహక్కు చట్టం ప్రతుల దహనం

విశాలాంధ్ర-పామూరు : ప్రజా వ్యతిరేకమైన భూహక్కు చట్టం జీవోలు ప్రభుత్వం రద్దు చేయాలిని జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పామూరులోని గుజ్జుల ఎల్మందరెడ్డి భవన్ వద్ద రైతు సంఘం నాయకులు పేరం రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కుచట్టం నల్లచట్టమని ప్రజల యొక్క సొంత ఆస్తులను ప్రభుత్వ అధికారులు ,ప్రజాప్రతినిధుల కను సన్ననలలో నడిచే విధముగా ఉన్న భూమి హక్కు చట్టం ను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వజ్రాలు సుబ్బారావు, ఇండ్ల నరసింహారావు, రాగిపాటి సూరిబాబు, తోట అబిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

బాలినేనికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఆదివారం హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాలినేని సంక్రాంతి తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువుటద్దం అని, విజ్ఞాన సర్వస్వమని, సామాజిక వికాసం అని, పండిత పామరులకు సమంగా లౌకిక విజ్ఞానం సంక్రాంతి సంబరాల నుండి అందుతుందని, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణం లేదా మకర సంక్రాంతి అంటారని తెలిపారు. పాత జ్ఞాపకాలన్నిటిని భోగిమంటలకు ఆహుతి ఇచ్చి కొత్త ఆశలు, కొత్త ఆశయాలకు స్వాగతం పలుకుతూ, రంగవల్లుల లోగిళ్లు, పచ్చని తోరణాల వాకిళ్లు, భోగితో భోగ భాగ్యాలు, ముత్యాల ముగ్గులు, హరిదాసుల కీర్తనలు, డుడూ బసవన్నల దీవెనలతో కమ్మని కనుముతో ముగిసే సంక్రాంతి ప్రతి ఇంటా నవ క్రాంతిని నింపాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని , ఆ భగవంతుడు సంక్రాంతి పండుగ ద్వారా ప్రజలకు సరికొత్త వెలుగులు నింపాలని దారపనేని పేర్కొన్నారు.

ప్రజా వ్యతిరేక జీవోలు భోగిమంటలో దహనం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గ ప్రజలకు తెదేపా ఇంఛార్జి ఎం ఎం కొండయ్య భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా కార్యాలయం వద్ద భోగి మంటని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెదేపా యువ నాయకులు ఎం గౌరీ అమర్ నాథ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అధికారంలోని వైకాపా ప్రభుత్వం ఇచ్చిన ప్రజా వ్యతిరేక జీవోలను భోగిమంటలో వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో డేటా నాగేశ్వరరావు, గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, కౌతరపు జనార్దనరావు, కర్పూరపు సుబ్బలక్ష్మి, పలగర్ల మస్తాన్రావు, నరాల తిరుపతి నాయుడు, తేలప్రోలు నాగేశ్వరరావు, అడ్డగడ రామయ్య, కుంచాల రామాంజనేయులు, పల్లగొర్ల బాలసుబ్రమణ్యం, తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

స్వామివార్ల గ్రామోత్సవం

విశాలాంధ్ర-పర్చూరు: చెరుకూరులో వేంచేసియున్న శ్రీత్రివిక్రమ అగస్తేశ్వర స్వామివార్ల గ్రామోత్సవం, శాంతి కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. భక్తులు స్వామవారిని దర్శించుకొని తీర్ధప్రసాదములు స్వీకరించారు. భక్తులకు అసౌకర్యము కలుగకుండ ఆలయ కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య ఏర్పాట్లు చేశారు.

కోడిపందేలు,పేకాట నిషేధం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండల పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎలాంటి జుదాలు అనగా కోడిపందెం, పేకాట , అక్రమంగా మద్యం విక్రయం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలకు బాధ్యులు తీసుకుంటామని తెలిపారు. అలాంటి సమాచారం ఉన్న యెడల పొన్నలూరు ఎస్సై మొబైల్ నెంబర్ 9121102207కి గానీ లేదా 100 నెంబర్‌కు ఫోన్ చేసి తెలిపాలన్నారు. చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాగలరు అని ఎస్సై సాంబశివయ్య తెలిపారు.

కనిగిరి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ఒకటో వార్డు కౌన్సిలర్ రామన బోయిన ప్రశాంతి శ్రీనివాసులు శనివారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు.. రంగవల్లులు.. హరిదాసుల కీర్తనలు.. గంగిరెద్దుల ఆటలు గాలిపటాల సందడిలు.. పైరు పచ్చల కళకళలాడుతూ అందరూ సుఖంగా సంతోషంగా ఉండాలని కోరారు. ప్రజలందరూ వైసిపి ప్రభుత్వానికి మద్దతు పలికి సీఎం జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా, బుర్ర మధుసూదన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు ప్రజలందరూ మద్దతు పలకాలన్నారు.

ఎమ్మెల్యే బుర్ర ఇంట సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కనిగిరి : ముత్యాల ముగ్గులు, మన సాంప్రదాయాలు, మన సంస్కృతి ప్రతిబింబించేలా ఆదివారం శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ ఇంట సంక్రాంతి శోభ వెల్లువెరిసింది. ఆదివారం బుర్ర మధుసూదన్ యాదవ్ -బుర్ర లక్ష్మీ దంపతులు ఆవరణలో చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, పెరుగు మురళీకృష్ణ, సానికొమ్ము రంగనాయకుల రెడ్డి ఇతర వైఎస్ఆర్‌పి నాయకులు ప్రజల మధ్య భోగి మంటలు వేసి భోగి శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు, ఉద్యోగస్తులు, కార్మికులు సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకొని ఆయురా రోగ్యాలతో సిరి సంపదలతో సుఖంగా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు కౌన్సిలర్లు దేవకి రాజీవ్, మన్సూర్, మస్తా న్వలి, శ్రీహరి, ఫిజియోథెరపీ డాక్టర్ నాయబ్ రసూల్ పాల్గొని బుర్ర దంపతులను ఘనంగా సన్మానించారు.

గోదాదేవి కళ్యాణం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణాన్ని కన్నుల పండుగగా వేద మంత్రోచ్చాల మధ్య ఆలయ పూజారి కొండవీటి సుదర్శన చార్యులు, మరియు పూజార్ల ఆధ్వర్యంలో గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం భోగి పండుగ సందర్భంగా అందులో భాగంగా ధనుర్మాస 30 రోజుల పాటు జరిగిన పూజా కార్యక్రమంలో ఆదివారం భోగి పండగ రోజున ప్రతి సంవత్సరం గోదాదేవి కళ్యాణ నిర్వహించేవారు. అమ్మవారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కళ్యాణి తిలకించారు. భక్తులు గోదాదేవికి సమర్పించుకున్న సారే కానుకను ఊరేగింపుగా ఘనంగా నిర్వహించారు. స్వామివారికి భోగి పండ్లు వేసి, సాయంత్రం పావలిపు సేవ నిర్వహించారు. భక్తులు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం భోగనంపాడు పంచాయతీ సచివాలయం నందు ఆదివారం నాడు ఎంపీడీవో కల్పన చేతుల మీదుగా విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి ఎంపీపీ కొండా బత్తిన మాధవరావు సెక్రెటరీ ఝాన్సీ రాణి ఏపీవో ఏపీఎం అంగనవాడి సూపర్వైజర్ రమాదేవి భోగనంపాడు సర్పంచి బడుగు సత్య సిబ్బంది పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టం ప్రతులను దహనం చేసిన సీపీఐ

విశాలాంధ్ర-దర్శి : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూమి హక్కు చట్టం ప్రతులను భోగి మంటలలో దగ్ధం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకమైన, ప్రజా కంటక మైన,రాష్ట్ర ప్రజలందరకు తీవ్రంగా నష్టం కలిగించే భూమి హక్కు చట్టం నల్ల చట్టం అని ప్రజల యొక్క సొంత ఆస్తులను ప్రభుత్వ అధికారుల కాళ్ళ దగ్గర, ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో నడిచే విధంగా ప్రజల యొక్క కడుపులు కొట్టే విధంగా ఈ చట్టం ఉందని వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెంటు భూమి లేదా స్థలము కొన్నాలన్న అమ్మాలన్నా ప్రజల కి ఎటువంటి సంబంధం లేకుండా మండల అధికారి ఈ పొలము స్థలము భూమి అతనిదే అని సర్టిఫై ఇచ్చిన తర్వాతనే రిజిస్ట్రేషన్ చేయాలన్నడం చాలా దుర్మార్గం, కన్న తల్లిదండ్రులు కొడుకులకు కూతుర్లకు కానుక ఇవ్వాలన్న రిజిస్ట్రేషన్ చేయాలన్నా మండల అధికారి ప్రమేయం లేకుండా చేయలేని దుర్మార్గమైన చట్టం అన్నారు. ఎవరైనా ప్రజల భూమిని కబ్జా చేస్తే దానిపై కేసు పెట్టాలన్న కోర్టుకు వెళ్లాలన్నా సర్టిఫై చేయాల్సిన అవసరాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని రమేష్ బాబు అన్నారు. అది కూడా హైకోర్టులో లాయర్ల సహాయం లేకుండానే డైరెక్ట్‌గా కేసు వేయాలంటే ప్రజలు ఎంత ఇబ్బందికి గురవుతారో ఎన్ని కిలోమీటర్లు ప్రయాణం చేసి ఆర్థిక భారంతో ఉంటుందో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉందని కోట్లు జడ్జీలను ఎక్కువ మందిని నియమించకుండా ఒక్క అధికారి వల్లే ఏమి పరిష్కారం అవుతుందని దుయ్యబట్టారు భారతదేశ వ్యాప్తంగా నాలుగు కోట్ల కేసులు పెండింగ్లో ఉన్న పరిష్కారం ఉంచలేని జిల్లా మొత్తం మీద ఒక అధికారి ఏ విధంగా పరిష్కరిస్తాడు అని ప్రశ్నించారు. వెంటనే భూమి హక్కు చట్టాన్ని రద్దు చేయకపోతే భోగిమంటల్లో దగ్ధం చేసిన భూమి హక్కు చట్టం ప్రతులు లాగా 2024 ఎలక్షన్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలందరూ దగ్ధం చేస్తారని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ నాయకులు కే హనుమంత రావు, జూపల్లి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, రాఘవులు, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ లోగిళ్లలో భోగి సందడి

విశాలాంధ్ర-పీసీపల్లి : తెలుగువారి పెద్ద పండుగ మకర సంక్రాంతికి ముందు రోజు వచ్చే పండుగనే భోగి పండుగ అంటారు సంక్రాంతిలో భాగంగా ముందుగా వచ్చే భోగి పండుగను మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు వారి ఇంటి ముంగిళ్ళలో భోగి పండగ కలలు నింపింది. మండలంలోని ప్రజలు తెల్లవారుజామునే నిద్రలేసి ఇంటి ముందు పెద్దపెద్ద భోగి మంటలు వేశారు ఇంటి ముందు కల్లాపి చల్లి రంగురంగుల భోగి కుండల ముగ్గులు తీర్చిదిద్దారు. ముగ్గుల చుట్టూ చెరుకుగడలు నిలబెట్టి సంక్రాంతికి స్వాగతం పలికారు. పెద్దలు పిల్లలు భోగి పండ్లు పోశారు ఈ సంవత్సరం పాడిపంటలతో గ్రామాలు సుభిక్షంగా ఉండడంతో ప్రజలు ఈ పండుగను ఆనందంగా జరుపు కుంటున్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి పోటీల్లోనూ చిన్నలు పెద్దలు పాల్గొని సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

వైభవంగా గోదాదేవి కళ్యాణం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని రామ భద్రాపురం గ్రామంలో గల కోదండ రామస్వామి దేవాలయం నందు ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నారాయణం సీతారామ దీక్షితులు ఆధ్వర్యంలో ఆదిత్య దీక్షితులు, ఎన్ రాఘవరామ్, శ్రీనివాస దీక్షితులు, ధనుంజయ దీక్షితులు తదితర వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీ గోదాదేవి, రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం వేదమంత్రాల మంత్రోచ్చారణ నడుమ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలు జంటలు పీటలపై కూర్చొని గోదాదేవి కళ్యాణ మహోత్సవం తమ చేతుల మీదుగా నిర్వహింప చేశారు. అనంతరం గోవింద నామ స్మరణతో దేవతామూర్తులకు అక్షింతలు వేశారు.

భోగభాగ్యాలతో ప్రజలు సంతోషంగా ఉండాలి

గరికపాటి వెంకట్

విశాలాంధ్ర-దర్శి : భోగితో భోగభాగ్యలు సిరులతో ప్రజలు సుఖ శాంతులతో ఆనందంగా ఉండాలని దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ఆకాంక్షించారు. జనసేన పార్టీ కార్యాలయం వద్ద భోగి మంటలు వేసి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ మకర సంక్రాంతికి ముందు రోజు వచ్చే పండుగనే భోగి పండుగఅని సంక్రాంతిలో భాగంగా ముందుగా వచ్చే భోగి పండుగను నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లోని ప్రజలు వారి ఇంటి ముంగిళ్ళలో భోగి పండగ కలలు నింపింది. మండలంలోని ప్రజలు తెల్లవారుజామునే నిద్రలేసి ఇంటి ముందు పెద్దపెద్ద భోగి మంటలు వేశారు ఇంటి ముందు కల్లాపి చల్లి రంగురంగుల భోగి కుండల ముగ్గులు తీర్చిదిద్దారు ముగ్గుల చుట్టూ చెరుకుగడలు నిలబెట్టి సంక్రాంతికి స్వాగతం పలికారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి పోటీల్లోనూ చిన్నలు పెద్దలు పాల్గొని సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు జన సైనికులు పాల్గొన్నారు.

పల్లెల్లో అంబరాన్నింటిన సంబరాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భోగి పండుగను గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు జరుపుకున్న సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం వేకువ జామునుండే భోగి మంటలు వేసి చలికాచుకున్నారు. ఇంట్లో పనికిరాని వస్తువులు భోగి మంటల్లో వేసి ఏడాది అంతా మంచి జరగాలని కోరుకుంటూ భోగి మంటలు వేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ముండ్లమూరు, వేంపాడు గ్రామాలలో దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సాహంగా పాల్గొని రంగు రంగుల ముగ్గులు అలంకరించారు. మహిళలు వేస్తున్న రంగు రంగుల ముగ్గులను పోటీలను గరికపాటి వెంకట్ తిలకించారు. గరికపాటి వెంకట రాకతో వేంపాడు గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టం ప్రతుల దహనం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రజా కంటక భూహకు చట్టం జీవోను రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి సుంకర అంజిరెడ్డి అన్నారు. మండలంలోని మారెళ్ళ గ్రామంలో గల కామ్రేడ్ మట్టా శరభారెడ్డి భవనం నందు జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కుచట్టం నల్లచట్టమని ప్రజల యొక్క సొంత ఆస్తులను ప్రభుత్వ అధికారులు ,ప్రజాప్రతినిధుల కను సన్నలలో నడిచే విధంగా ప్రజలు కడుపులు కొట్టే విధంగా ఈ చట్టం ఉందని, తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సెంటు భూమి కొనాలన్న, అమ్మాలన్నా ,ప్రభుత్వ అధికారులు ధ్రువీకరణ చేయడం తప్పని సరి చేయటం సరి కాదని అన్నారు. ఈ చట్టంలో ని లోటు పాట్లను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మారెళ్ళ గ్రామ శాఖ కార్యదర్శి ఎర్రబోయిన కోటయ్య, తన్నీరు పిచ్చయ్య, గోగుల శీను, సిరుమామిళ్ల అంజయ్య, సన్న బోయిన ఆదినారాయణ, సుంకర చిన్నఅంజిరెడ్డి, సిరుమామిళ్ల నాగార్జున, పాలపర్తి సుందర రావు, బత్తుల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌పై అవగాహన

విశాలాంధ్ర-వెలిగండ్ల : వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కేంద్ర ప్రభుత్వం నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించేందుకు ఏర్పాటు చేయబడిందని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కొటాలపల్లి, చోడవరం గ్రామంలో వికసిత్ సంకల్ప యాత్ర ఎల్ఈడి ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలపై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుకుమార్ మాట్లాడుతూ భారత్ లో వికసిత్ సంకల్ప యాత్ర లో భాగంగా ఆయుష్మాన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.

కీడు తొలగాలి..ఏపీ వెలగాలి

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రంలో కీడు తొలిగి ఏపీ వెలగాలని టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు వైసీపీ చీకటి జీవోలను, అక్రమ కేసులను భోగిమంటల్లో వేసినట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలతో రాష్ట్రానికి కీడు పట్టిందని ఈ సంక్రాంతితో కీడు వదిలి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వెలగాలనే సంకల్పంతో భోగిమంటల వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. భోగి మంటల్లో వైసీపీ ప్రభుత్వ చీకటి జీవోలను,టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, లోకేష్, టీడీపీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసుల ఎఫ్.ఐ.ఆర్ ప్రతులను భోగి మంటల్లో వేశామన్నారు. ఈ మేరకు ప్రజలందరికి భోగి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. భోగిమంటలు ప్రగతికి కాంతులని జగన్ రెడ్డి చీకటి పాలనను భోగి మంటల వెలుగుల్లో తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలందరికి కష్టనష్టాలు తొలగిపోయి స్వేచ్ఛాయుతమైన జీవితం గడపాలంటే వైసిపి పాలన అంతానికి ఈ సంక్రాంతి ఆరంభం కావాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్, జీవి నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, తేజ వెంకటేశ్వరరావు దితరులు పాల్గొన్నారు.

మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు విజయలక్ష్మి పురంలోని సంఘం కార్యాలయం ఆవరణంలో సభ్యులతో కలిసి అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఘనంగా నిర్వహించారు. తాండ్ర మాట్లాడుతూ కార్యాలయం ఆవరణలో కుల మతాలకు అతీతంగా మాజీ సైనికుల కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకోవటం సంతోషదాయకమన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ముగ్గుల పోటీలకు తాండ్ర సాంభశివరావుతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, సీనియర్ మహిళా సభ్యురాలు మాధవిలతలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రజలకు భారతీయులు అందరికీ జిల్లా మాజీ సైనికుల తరపున భోగి, సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం కోశాధికారి పువ్వాడ యల్లమంద, జాయింట్ సెక్రటరీ ఆసాది రామకృష్ణా రెడ్డి, మాజీ సైనికులు షేక్ కర కృష్ణా రావు, షేక్ బాజీ, పర్వత రెడ్డి రామాంజనేయులు, రుక్మధ రావు, రాయి పూడి శ్రీనివాసరావు, కొలసాని వేణు, లక్ష్మి నారాయణ ప్రసాద్, నరసింహారావు, మహిళా సభ్యులు అక్కల తిరుపతమ్మ, ఆదే రాఘవా దేవి పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా ఆడ్డబిడ్డలను కంట తడి పెట్టిస్తే ఆ కన్నీటి ప్రవాహంలో కొట్టుకు పోతారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపల్లె తాలూకా కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయుసి) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 34వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఆదివారం శిబిరాన్ని సందర్శించిన ప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా సమ్మె చేస్తుంటే న్యాయమైన సమస్యలను పరిష్కరించ కుండా భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఎస్మా చట్టాని తీసుకు వచ్చినా ఎక్కడా భయపడకుండా మొక్కవోని దీక్షతో తమ పోరాటాలను ఉధృతం చేస్తున్న అంగన్వాడీలను ఆయన అభినందించారు. సలహాలు రాయుడు సజ్జల రామకృష్ణారెడ్డి అంగన్వాడీలను చులకన చేసి మాట్లాడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఝాన్సీ లక్ష్మీబాయ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి ప్రసాద్ పిలుపు నిచ్చారు. అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి రైతు సంఘం అండగా ఉంటుందన్నారు. అంగన్వాడీల ఉద్యమం మరింత ఉధృతం కాక ముందే ప్రభుత్వం దిగివచ్చి సమస్యలను పరిష్కరించాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ నాయకులు నాగ మల్లేశ్వరమ్మ, వై. కనకదుర్గ, అరుణశ్రీ, అనూష, విజయ, పాప, సబీనా, నాంచారమ్మ, పర్వీన, సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ పాల్గొన్నారు.

భూ హక్కుల చట్టం జీవోలను రద్దు చేయాలి

విశాలాంధ్ర - రేపల్లె : ప్రభుత్వం తీసుకువస్తున్న భూ హక్కుల చట్టం జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ వేమూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద భోగి మంటల్లో జీవో కాపీలను దగ్ధం చేశారు. సిపిఐ బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ ప్రపంచ బ్యాంకు నిర్ణయం మేరకు కేంద్ర ప్రభుత్వం నియమించిన నీతి ఆయోగ్ ఆదేశాలకు అను గుణంగా రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చింది ఈ చట్టం ఎంతో ప్రమాదకరమైనది అన్నారు. ఈ జీవోకు వ్యతిరేకంగా న్యాయవాదులు, మేధావులు, రైతు సంఘాలు తదితరులు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారని అందులో భాగంగా సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో జీవో కాపీలను దగ్ధం చేసినట్లు బాలాజీ తెలిపారు తక్షణమే జీవో ను రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయ కులు బందారు శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, చేతివృత్తి దారుల సమాఖ్య నాయకులు కొడాలి రామ కొటేశ్వరరావు, డి. రామారావు, బి.పెద్దిరాజులు, టి. రాఘురాం ప్రసాద్, మునగాల శంకరరావు, న్యాయవాది జి.దుర్గ పాల్గొన్నారు.

సంప్రదాయానికి సంస్కృతికి ప్రతీక సంక్రాంతి

విశాలాంధ్ర - బల్లికురవ : తెలుగువారి సంప్రదాయానికి సంస్కృతికి సంక్రాంతి పండుగ ప్రత్యేకంగా నిలుస్తుందని అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాత మల్లయపాలెం గ్రామంలో సంక్రాతి పర్వదిన పురస్కరించుకొని పొట్టేళ్ల పందాలు నిర్వహిస్తుండగా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హనిమిరెడ్డి హాజరయ్యారు. గ్రామ సర్పంచి జూపల్లి రాఘవరావు,మాజీ సర్పంచి అబ్బారెడ్డి బాలకృష్ణ ముద్దపాట్టి చంద్రశేఖరరావు (శంకరన్న),మంచల శ్రీనివాస్ రెడ్డి,సీత రెడ్డి పాల్గొన్నారు.

కళానికేతన్ కళాపరిషత్ నాటిక పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-పర్చూరు: మండలం లోని వీరన్న పాలెంలో కళానికేతన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో 8వ జాతీయ స్థాయి నాటిక పోటీలు శనివారం రాత్రి ప్రారంభమైనాయి. మొదటిగా సభ సమావేశాలు జరిగాయి. అనంతరం నాటికలను ప్రదర్శించారు.

క్షమించటంలోనే నిజమైన ప్రేమ ఉందని తెలిపే 'చీకటి పువ్వు' నాటిక

సమాజంలో పరిస్థితులకు మనిషి అతీతం కాదు...తప్పులు చేయటం సహజం కానీ తప్పులు తెలుసుకొని పశ్చత్తాప పడిన తర్వాత వారిని క్షమించినప్పుడే నిజమైన ప్రేమ ఉందని తెలిపే చీకటి పువ్వు నాటిక కనివిప్పు కల్గిస్తుంది.

జాతి, మత ద్వేషాలతో రగిలి పోతున్నాయనే ప్రదర్శనే 'కొత్త పరిమళం'

ఇండియా, పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో మూడో ప్రపంచ యుద్ధ భయంతో ప్రజలు క్షణక్షణం వణుకుతూ నరకయాతన పడుతూ జీవనం సాగిస్తున్న కాలంలో జాతి, మత ద్వేషాలతో దేశాలు రగిలి పోతున్నాయి. సరిహద్దు జీవిత గాథే కొత్త పరిమళం నాటికి ఇతివృత్తం

పూర్వ విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజీలో 1995 -96 చదివిన పూర్వ విద్యార్థులు సంక్రాంతి పండుగ సందర్భంగా పూర్వ విద్యార్థుల కలయిక జరిగింది. ఈ సందర్భంగా వివిధ హోదాలో ఉన్న ప్రముఖులు హాజరయ్యారు. మండల పరిధిలో ఉన్న నిరుద్యోగులకు మా వంతు సహకారం అందిస్తామని, ప్రస్తుత జనరేషన్ చదువుపై ధ్యాస ఉంచి తమ గోల్ ను నిర్ధారించుకోవాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ పేరిశెట్టి వెంకటనారాయణ, ఎమ్మెస్ క్యాఫ్యాస్ అధినేత షేక్ జిలాని, కాపు సంఘం నాయకులు ముంగర పూర్ణచంద్రరావు, ఆలపాటి వెంకట సుబ్రహ్మణ్యం, లేళ్ల సోమశేఖర్, బొమ్మల రవి కిరణ్, చేగుడి ఎబినేజర్, ఆర్మీ అవల్దార్ పొగడ దండ ఆదిశేషు, దారా రవికుమార్, ఆలపాటి సుబ్బారావు, 95- 96 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మేసిన మంచు దుప్పటి..

విశాలాంధ్ర - బల్లికురవ : మండల కేంద్రమైన బల్లికురవ, నక్కబొక్కలపాడు, మల్లాయ పాలెం, కొప్పరపాలెం, చెన్నుపల్లి, కొప్పెరపాడు,ఎస్ ఎల్ గుడిపాడు తదితర గ్రామాలలో ఆదివారం తెల్లవారుజాము నుండి విపరీతంగా కురుస్తున్న మంచు గ్రామాలలో కమ్ము కోవడంలో మంచు దుప్పటి కప్పినట్లు కనిపించింది.ఎటు చూసినా పొగ మంచు దట్టంగా కమ్మేయటంతో వాహన చోదకులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెల్లవారుజాము నుంచి దట్టమైన మంచు కురుస్తూ రహదారులను కమ్మేస్తుండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహన చోధకులు నానా అవస్థలు పడుతు ఎక్కడ వాహనములు అక్కడ ఆపుకున్నారు. ఉదయం 10:00 గంటల వరకు మంచు కురుస్తుండడంతో పాటు చల్లటి గాలులు వీస్తుం డడంతో వృద్ధులు చలికి బయటికి రావడానికి హడలిపోయారు. ఆడపిల్లలు రంగుల హరివిల్లులతో ఇంటిముందు ముగ్గులను ప్రత్యేకంగా అలంకరించారు.

భోగి వేడుకలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్ ఆర్ అండ్ పీ ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి పండుగను పురస్కరించుకొని భోగి మంటలు వేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం గ్రంధి నారాయణమూర్తి ఆర్థిక సహకారంతో పాండురంగ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యావసరాలు, అరిసెలు పంపిణీ చేశారు. రామ స్తంభంలో వృద్ధులకు అన్నదానం చేశారు. పోలుదాసు రామకృష్ణ, చారు గుళ్ళ గురు ప్రసాద్, అమరా వీరాంజనేయులు, డివి సురేష్, నారాయణమూర్తి, మమిడాల శ్రీనివాసరావు, గుర్రం బదరీనాథ్, బాలగంగాధర రావు, శ్రీను, రామారావు, రామదాసు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

కనిగిరి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు హనుమంతునిపాడు మండల ప్రజలకు దాసర్లపల్లి సర్పంచ్ భవనం కృషారెడ్డి "భోగి "సంక్రాంతి" కనుము" పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ అధ్వర్యంలో 'భోగి సంకల్పం'

విశాలాంధ్ర-ఒంగోలు : "పల్లె పిలుస్తోంది రా కదలి రా" పేరుతో టీడీపీ భోగి సంకల్పం పేరుతో ఒంగోలు నగరంలోని టీడీపీ కార్యాలయం నందు కుటుంబ సమేతంగా భోగిమంటలు వేసిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ఏపీకి పట్టిన కీడు తొలగాలని కోరుకుంటూ సమస్యల ఫోటోలను, జగన్ ప్రభుత్వ అక్రమ జిఓలను భోగిమంటల్లో పడేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రుక్మిణి శ్రీకృష్ణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలోని కాకాని పాలెం లో ఉన్న శ్రీకృష్ణ మందిరం రామాలయం నందు ఆదివారం శ్రీ రుక్మిణి శ్రీకృష్ణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమానికి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై శ్రీ రుక్మిణి శ్రీకృష్ణ స్వాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి మహేష్ ఎమ్మెల్యే రవికుమార్ ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు.

కరణంకు పలువురు పరామర్శ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లో ఉండి చికిత్స తీసుకుని పూర్తి ఆరోగ్యంగా నియోజక వర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ ఒంగోలులోని స్వగృహానికి చేరుకున్నారు. సింగరకొండలో ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి వచ్చిన ఆయనకు ఘన స్వాగతం లభించింది. జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున, ఆయన తనయుడు జిల్లా యువత అధ్యక్షులు మేరుగ నాగ్ చందులు ఆయనను కలిసి పరామర్శించారు. నియోజకవర్గంలోని పలువురు అధికారులు, సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు కరణం ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ నియోజక వర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన శీలం చంటి

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర మంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులైన పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం చంటి ఆదివారం కలిశారు.

యథేచ్ఛగా గ్యాస్ మాఫియా

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రధాన రహదారుల కేంద్రంగా గ్యాస్ మాఫియా నడుస్తుంది. అడ్డదారిలో అధిక ధరలకు గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విధంగా గ్యాస్ మాఫియా అక్రమార్కుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది జనావాసాల్లోనే రీఫిల్లింగ్ సాగిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రధాన రహదారులతో పాటు మండలంలో పలు ప్రాంతాలలో రీఫిల్లింగ్ యదేచ్ఛగా సాగిస్తున్నారు. దందాను అడ్డుకట్టు వేసే నాధుడు లేకపోవడంతో విచ్చలవిడిగా గ్యాస్ మాఫియా రెచ్చిపోతున్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో గ్యాస్ రిఫిల్లింగ్ చేస్తూ పేద ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. పెద్ద సిలిండర్ల నుండి చిన్న సిలిండర్లకు రీ ఫిల్లింగ్ చేసే సమయంలో ఒక్కసారిగా మంటలు అంటుకొని పెను ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. అయి నప్పటికీ ధనార్జనే ధ్యేయంగా కొందరు అక్రమార్కులు ఇటువంటి చర్యలకు పాల్పడుతుండడం నిత్యం జరుగుతూనే ఉంటుంది. గతంలో కొన్ని ప్రాంతాల్లో గ్యాస్ రీ ఫిల్లింగ్ చేసే సమయంలో మంటలు అంటుకొని చేతులతో పాటు శరీరంలో కొన్ని భాగాలు కాలిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. గ్యాస్ సిలెండర్లను అధికంగా ఉపయోగించని వినియోగదారుల నుండి ఎల్పీజి సిలెండర్లను కొనుగోలు చేసి రీ ఫిల్లింగ్ చేసి అధిక ధరలకు ఇతరులకు అమ్మేస్తున్నారు మరీ ముఖ్యంగా ఐదు కేజీల సిలిండర్ లోకి రీ ఫిల్లింగ్ చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇటువంటి గ్యాస్ మాఫియాపై పౌర సరఫరాల శాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు దీంతో ఏమాత్రం భయం లేకుండా గ్యాస్ మాఫియా చుట్టుపక్కల ప్రజలను వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రం స్పందించి గ్యాస్ మాఫియా చేసే వారిపై చర్యలు తీసుకొని గ్యాస్ మాఫియాకు అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రమాదాలకు తావు లేకుండా కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలులోని గుంటూరు రోడ్డు లో విప్లవీరుడు స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి క్షత్రియ సంఘం సభ్యులు రాము అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బాలినేని ప్రణీత్ రెడ్డి,శిద్దా సుధీర్ బాబు చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముందుగా అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం సభ కార్యక్రమంలో ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఈ దేశ స్వాతంత్రం కోసం పోరాడి అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించటం జరిగిందని ఆయన పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్క భారతీయుడి లో ఉండాలని ఇలాంటి మహనుభావుడు విగ్రహం ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసినందుకు చాలా గర్వంగా ఉందని విగ్రహ నిర్మాణ కోసం అహర్నిశలు పోరాడిన రావూరు బుజ్జిని అలాగే ప్రకాశం జిల్లా అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్షులు వాసుని అభినందించారు. మరో అతిథి సిద్ద సుదీర్ బాబు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు నా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా క్షత్రియ సేవ సంగం అధ్యక్షులు కాకర్లపూడి నరసింహారాజు,గౌరవ అధ్యక్షులు జంపని కృష్ణంరాజు, సీతారామరాజు సేవా సమితి అధ్యక్షులు వాసు.వంగవీటి మోహన రంగా సేవా దళ్ అధ్యక్షులు రావూరి బుజ్జి,50వ డివిజన్ కార్పొరేటర్ అంబటి ప్రసాద్, వైసీపీ నాయకులు గాంధీ, ప్రభాస్ ఫ్యాన్స్ నగర అధ్యక్షుడు నాగరాజుమరియు ప్రకాశం జిల్లా అల్లూరి సీతారామరాజు సేవా సమితి సభ్యులు క్షత్రియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భోగి మంటల్లో 'ఎస్మా జీవోల ప్రతులు

విశాలాంధ్ర-ఒంగోలు: వేతనాలు పెంపు, గ్రాట్యుటీ అమలుపై పోరాడుతున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా ఎస్మా విధించి సంజాయిషీ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఎస్మా, జీ.ఓ.లు, సంజాయిషీ నోటీసులను భోగి మంటల్లోవేసి తగులబెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్స్ కోసం 34రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు.నిధులు ఉన్నా వేతనాలు పెంచేది లేదంటూ సమ్మె విరమించి విధుల్లో చేరుకుంటే కొత్తవారిని తీసుకొంటామంటూ బెదిరించటం దుర్మార్గమన్నారు.సమ్మెలో ఉన్న అంగన్వాడీల పట్ల ఎస్మా,నోటీసులు జారీ చేస్తూ జగనన్న మొండి వైఖరిని భోగిమంటల్లో తగులబెడుతున్నామని అన్నారు.ఈ జీ.ఓ.,నోటీసులు దహనంలో సిఐటియు జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు కాలం సుబ్బారావు,యం.రమేష్ జిల్లానాయకులు జీ.వి. కొండారెడ్డి,టి.మహేష్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాప్రధానకార్యదర్శి కంకణాల ఆంజనేయులు,ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి,కెవిపియస్ జిల్లాకార్యదర్శి బి.రఘురామ్, స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అయ్యపరెడ్డి,యస్.యఫ్.ఐ.జిల్లా కార్యదర్శి సి. హెచ్.వినోధ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)నాయకులు ప్రశాంతి, జ్యోతి,సంధ్యలు పాల్గొన్నారు.9వ రోజు 24గంటల నిరవధిక రిలే దీక్షలను ప్రారంభించిన అయ్యపరెడ్డి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని యస్. డబ్ల్యు,యఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అయ్యపరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కె.వి.పి.యస్.రాష్ట్రనాయకులు ఎ.రాఘవులు మాట్లాడుతూ వేతనాలు పెంపు సాధించేంత వరకు పోరాటానికి మద్దతు ఉంటుందని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.వి.కొండారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయకుండా జీవించే హక్కును కాలరాస్తున్న ప్రభుత్వం అంగన్వాడీ సేవలను ఎస్మా పరిధిలోకి తేవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. భయపెట్టటం తప్ప ప్రభుత్వ బెదిరింపులకు బయటపడిన చరిత్ర అంగన్వాడీలకు లేదన్నారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్, జిల్లాకార్యదర్శి టి.మహేష్ పాల్గొన్నారు.

ఎస్మా చట్టంతో చలికాచుకున్న అంగన్వాడీలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : అంగన్వాడీలను యూనియన్ నాయకురాలు తాతపూడి ప్రమీల మాట్లాడుతూ ఎస్మా చట్టం ప్రయోగించి అంగన్వాడీలని అనగ తొక్కాలని ప్రభుత్వానికి చేతగాని తనమని న్యాయమైన కోర్కెల కోసం అడుగుతుంటే బల ప్రయోగం చేసి నోటీసులు ఇస్తున్నారని, నోటీసులకు భయపడేది లేదని ప్రభుత్వం దిగివచ్చేంత వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ క్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య గూడూరు సాలోమి, హామీమ్మ, ఎస్ మరియమ్మ, పద్మ, సువర్ణ, ఫ్లోరిన్సీ, మరియకుమారి, సత్యవతి, విజయ్ కుమారి, నీలమ్మ, ట్రెని, దీనమ్మ, అరుణ, చెన్నమ్మ, భూషణం, ఎలిశమ్మ, ఎస్తేరు, ఉషశ్రీ పాల్గొన్నారు.

భోగి పండగ వేడుకల్లో శిద్దా రాఘవరావు దంపతులు

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు లాయర్ పేట లోని వారి నివాసంలో జరిగిన భోగి పండగ వేడుకలలో కుటుంబ సభ్యులతో కలసి భోగి వేడుకలలో పాల్గొన్న శిద్దా రాఘవరావు,శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు.ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు,టీటీడీ బోర్డ్ సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతుల తో కలసి సంప్రదాయ పద్దతిలో భోగి మంటలు వేసి అగ్ని దేవునికి,సూర్య భగవానునికి నమస్కారం చేసుకున్నారు.గంగిరెద్దులకు వస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకలలో రావిపూడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన దర్శకులు అనిల్

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రముఖ సినీ యువ దర్శకులు అనిల్ రావిపూడి తన అభిమానీ కృపారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ను తన స్వగ్రామం చిలుకూరి వారి పాలెం లో ఆవిష్కరించారు. నందమూరి బాలకృష్ణ అనిల్ రావి పూడి ఫోటోలతో క్యాలెండర్ ను అభిమానులు ఏర్పాటు చేయడం జరిగింది. సంక్రాంతి పండుగను ప్రతి ఏడాది తండ్రి రావిపూడి బ్రహ్మయ్య, తల్లి అనంతలక్ష్మి, గ్రామస్తుల మధ్య పండగ వేడుకలు జరుపుకోవడానికి స్వగ్రామానికి చేరుకుంటారు. ఇటీవల నందమూరి బాలకృష్ణ హీరోగా,ఆయన దర్శకత్వం వహించిన భగత్ కేసరి మూవీ సూపర్ డూపర్ హిట్ కావటంతో హిట్ దర్శకుల లిస్టులో అనిల్ రావిపూడి చేరారు. కె ఆర్ ఎన్ నాయక్, కే దినేష్, కరుణాకర్, రంగనాయక, తిమోతి పాల్గొన్నారు.

జీవో ప్రతులను భోగి మంటల్లో దహనం

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు భోగి పండుగ సందర్భంగా గిద్దలూరు పట్టణంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జగన్‌రెడ్డి పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరంకుశ విధానాలతో విడుదల చేసిన ప్రజా వ్యతిరేఖ జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మార్టూరు : విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం మండలంలోని వలపర్ల చెందిన మచ్చ సుబ్బరాయుడు అలియాస్ బుజ్జి (60)భోగి పండుగ రోజు ఉదయాన్నే పూజకు పూలు కోస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సుబ్బారాయుడు మార్టూరులో గ్రానైట్ ఫ్యాక్టరీ నిర్వహిస్తూ యూనియన్ బ్యాంక్ సమీపంలో అద్దెకు ఉంటున్నాడు. భోగి పర్వదినాన పూజ చేసుకుందామని ఆదివారం ఉదయం పూలు కోస్తుండగా విద్యుత్ తీగ తగిలి మృతి చెందాడు. గమనించిన భార్య ఇరుగుపొరుగు వారిని పిలిచి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు భావించి సుబ్బరాయుడు ముగ్గురు కుమార్తెలు అమెరికాలో ఉండటంతో వారు వచ్చేంతవరకు మృతదేహాన్ని చిలకలూరిపేట మార్చురీకి తరలించి భద్రపరిచినట్లు భార్య తెలిపారు.

గుండెపోటుతో నారాయణ యాదవ్ మృతి

విశాలాంధ్ర-గిద్దలూరు : నియోజకవర్గ బిసిసై పార్టీ ఇంచార్జ్ పెట్టెల నారాయణ యాదవ్ గుండెపోటుతో ఆదివారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. చెన్నైలోని అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన కుమారుడు శ్రీరామ్ తెలిపారు. ఆయన అంత్యక్రియలు స్వగ్రామం మండలంలోని నరవ బయనపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జరగనున్నట్లు తెలిపారు. ఈయన మృతి పట్ల నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు,యాదవ సంఘం నాయకులు,స్నేహితులు,బంధుమిత్రులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పల్లె సంస్కృతులను కాపాడుకోవాలి

- వైసీపీ ఇన్‌చార్జి శివప్రసాదరెడ్డి

విశాలాంధ్ర-దర్శి : గ్రామీణ సంస్కృతులను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందాని దర్శి నియోజకవర్గ వైస్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ బుచేపల్లి శివప్రసాద రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రంగాణంలో ముగ్గుల పోటీలను నిర్వహించా రు. 200మంది మహిళలు ఈ పోటీలల్లో పాల్గొన్నారు. జిల్లాపరిషత్ చైర్మన్ బుచేపల్లి వెంకాయమ్మ తో కలిసి ముగ్గులను పరిశీలించారు. అనంతరం గెలుపొందిన వారికీ బహు మతులు ప్రధానం చేశారు. వైస్ ఎంపిపి సోముదుర్గరెడ్డి, మాజీ ఎంపిపి దేవధానం, పుల్లారెడ్డి, కెవి రెడ్డి, బాపిరెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

భోగి మంటల్లో అక్రమ జీవోలు దహనం

విశాలాంధ్ర - అద్దంకి : రాష్ట్ర తెలుగుదేశంపార్టీ పిలుపు మేరకు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో పల్లె పిలుస్తోంది రా కదలి రా టిడిపి భోగి సంకల్పం పేరుతో ఆదివారం మండలంలోని మనికేశ్వరం గ్రామ తెలుగుదేశంపార్టీ ఆధ్వైర్యంలో రాష్ట్రానికి కీడు తొలగాలని కోరుతూ సమస్యల ఫోటోలను జగన్ ప్రభుత్వ అక్రమ జీవో ప్రతులను తెలుగుదేశం పార్టీ శ్రేణులు భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : 1980 - 81 వ సంవత్సరంలో మండలం లోని దేవాంగపురిలో ఉన్న భట్ట వీరన్న అండ్ బీరక నాగయ్య ఉన్నత పాఠశాలలో ఎస్ ఎస్ సి చదివిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో సమ్మేళనం అయ్యారు. ఈ సందర్భంగా దూర ప్రాంతాల నుంచి వచ్చిన మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ సంతోషాలను పంచుకున్నారు. దేశ సేవలో నౌక దళంలో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన దేవరకొండ వీరారాఘవులును సన్మానించారు. వై వీ ప్రసాదరావు, ఎం ఏ శర్మ, నవోదయ, రాఘవ, ఏడుకొండల రెడ్డి, మురళీ మోహన్ రెడ్డి, జయరామి రెడ్డి, రమేష్, తన్నీరు పాండు, శ్రీను, రత్నరాజు, కమల కుమారి, బాపూజీ, చౌడేశ్వరి, శేషారత్నం, దివి పాండు, రమేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చీకటి జీవోలను తొలగించాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్ర ప్రభుత్వం పలు చీకటి జీవోలను తొలగించాలని మండల టిడిపి అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి నాయకులు భోగి మంటల్లో జీవోలను తగలబెట్టింది. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నాటక రంగాన్ని యువత ప్రోత్సహించాలి

- మాజీ ఎమ్మెల్యే కందిమళ్ల జయమ్మ

విశాలాంధ్ర - యద్దనపూడి : గ్రామీణ ప్రాంతాలలో యువత నాటిక రంగాన్ని ప్రోత్సహించాలని మాజీ ఎమ్మెల్యే కందిమళ్ళ జయమ్మ అన్నారు. మండలంలోని అనంత వరం గ్రామంలో గుదే పాండురంగారావు, బ్రదర్స్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో ఎన్టీఆర్ కళాపరిషత్ ద్వారా నిర్వహిస్తున్న, ద్వితీయ సంవత్సర నాటిక పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభాధ్యక్షురాలుగా నవ్యాంధ్ర రచయిత్రుల గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ వ్యవహరించారు, విశిష్ట అతిథి గా ఇన్నర్ విల్ క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ళ ఇందిరా హాజరైనారు. సన్మాన గ్రహీతగా కథ, నవల రచయిత్రి చంద్ర లత ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తరించిపోతున్న నాటక రంగాన్ని గ్రామాలలో మరల వెనుకటి రోజులను గుర్తు చేస్తూ, నాటికి రంగాన్ని బతికించాలి అనే ఉద్దేశంతో పాండురంగారావు, వారి సోదరులు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని వ్యయ ప్రయాసలకు ఓర్చి గ్రామస్తుల సహాయంతోనాటిక రంగాన్ని మరలా బతికిస్తున్నందుకు అభినందనీయమన్నారు.ఎన్టీఆర్ కారణజన్ముడని, ఏ పాత్రలోనైనా ఇట్టే ఓదిగిపోయే పాత్రలో లీనమై, పాత్రకు జీవం పోసే వాడిని అన్నారు.నాల్గవ రోజు మూడు నాటికలను ప్రదర్శించారు. మంచు చలిలో కూడా ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాటికలను తిలకించేందుకు ప్రత్యేకమైన టెంట్లు ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ బాధ్యతలను గుదే తారకరామారావు, గుదే హరిప్రసాద్ రావు, వెంకట సుబ్బారావు, శ్రీనివాసరావు, కొరటాల వంశీకృష్ణ, మద్దినేని జయరామకృష్ణ పోపూరి సుబ్బారావు పెదవల్లి సాంబశివరావు పెదవల్లి కళ్యాణ చక్రవర్తి తదితరులు నిర్వహించారు.

రాబోయే ఎన్నికల్లో టీడీపీదే విజయం

- ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాబోవు రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఆదివారం మండలంలోని నల్లమల్ల అటవీ ప్రాంతమైన గిరిజన గూడేలలో, బోడు, అయ్యన్న కుంట, మరియు నల్లగుంట్ల చెంచు గిరిజన గూడేలలో ఆదివారం నియోజకవర్గ అభ్యర్థి గూడూరీ ఎరిక్షన్ భవిష్యత్తు గ్యారెంటీ, బాబు బాబు సూరిటి అనే కార్యక్రమాన్ని, నల్లగుంట్ల తెలుగుదేశం పార్టీ నాయకుడు శేఖర్ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు, మరియు ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. వైసీపీ నుండి కుటుంబాలు టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరిక మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో ఎలకపాటి రాజయ్య, వారి పది కుటుంబాలు యర్ర గొండ పాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరడం జరిగింది. అనంతరం వారికి ఎరిక్షన్ బాబు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకిఆహ్వానించడం జరిగింది.భారీగా చెంచులు పాల్గొని , కార్య కర్తలు పాల్గొన్నారు. షేక్ మాబు, బట్టు సుధాకర్ రెడ్డి, దోరెద్దుల రామకృష్ణ, దొడ్డ శేషాద్రి, చంటి, దేశ్ నాగేంద్ర బాబు, ఈదర మల్లయ్య, కడిబెట్ల శ్రీనివాస యాదవ్,మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బుర్ర దంపతులకు సన్మానం

విశాలాంధ్ర-కనిగిరి : సంక్రాంతి పండగ పురస్కరించుకొని శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్, బుర్ర లక్ష్మీ దంపతులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారాధ్యంలో ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో లేదా పొడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయి అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ ప్రజల మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే బుర్ర అహర్నిశలు కృషి చేసి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మరళా కనిగిరి నియోజకవర్గ ప్రజలు వైసిపి ప్రభుత్వానికి మద్దతు తెలిపి బుర్ర మధుసూదన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కౌన్సిలర్లు కో ఆప్షనల్ సభ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయంలో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర-గిద్దలూరు : ఈ నెల 22 వ తేదీన అయోధ్యలోని శ్రీరాముని మందిర ప్రారంభం కానున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు పీవీ శివా రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం గిద్దలూరు పట్టణంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ఉన్న శ్రీ పాతాళ నాగేశ్వర స్వామీ దేవాలయం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, నియోజకవర్గ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, పట్టణ బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్షులు రామయ్య,పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు రమణ, ఆవుల సురేష్ పాల్గొనడం జరిగింది.

జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-పర్చూరు: జనసేన పార్టీ జెండాను స్థానిక బొమ్మల సెంటర్‌లో ఆదివారం జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, జనసైనికులు ఆవిష్కరించారు. బాణాసంచాను భారీగా పేల్చారు. డప్పువాయిద్యాలతో ర్యాలీగా బయలుదేరి అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంకు చేరుకుని సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ, టీడీపీ కలిపి పోటీ చేస్తున్నాయని, ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసి గెలిపించాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, మేనిఫెస్టో కమిటీ సభ్యులు దేవా వరప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ సమన్వయకర్త పెదపూడి విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, వైద్యుల విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షులు డాక్టర్ పాకనాటి గౌతమ్‌రాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నాయకులు విన్నకోట రవి, మన్నెం శ్రీకాంత్, ఆలా అనిల్‌కుమార్, విన్నకోట అజయ్, గ్రంధి రాజశేఖర్, తులసి సునీల్‌కుమార్, కారంపూడి సందీప్ తేజ, లగడపాటి సుచంద్, అచ్చుకోల సతీష్, తోట మణికుమార్, కొసన యశ్వంత్, ఉప్పుటూరు సిద్ధు, ఉటుకూరి బాలసుబ్రహ్మణ్యం, నియోజకవర్గ సమన్వయకర్తలు, మండల అధ్యక్షులు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, శాసన మండలి చీఫ్ విప్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోతుల సునీత, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేడు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరూ సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన కోరారు.

ప్రసాదరావు సభ విజయవంతం

విశాలాంధ్ర - బాపట్ల : విశ్రాంత ఐఆర్ఎస్‌గా ప్రజలకు సేవ చేసేందుకు బాపట్ల పట్టణంలోని క్రిస్టియన్ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా పరిచవేదికకు వేలాదిగా వచ్చి విజయయవంతం చేసిన ఏడు నియోజకవర్గాల ప్రజలకు రాధేయ్ ఇంఫ్రాస్ట్రక్చర్ గ్రూప్ అధినేత దగ్గుమల్ల రాధేయం తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు సీటు కేటాయిస్తే మీరు చూపిన అభిమానాన్ని మదిలో ఉంచుకుని స్వయం ఉపాధి కల్పించి ప్రజలకు, రైతులకు, మహిళలకు భరోసా కల్పిస్తామని తెలిపారు. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. మీరు చూపిన ప్రేమ అభిమానాలు మా మదిలో ఎప్పటికి గుర్తుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట బై, పేరాల కన్నా తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల పార్లమెంట్ కోఆర్డినేటర్ గా 'శ్రీపతి'

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో 534 పార్లమెంట్ స్థానాలకు కోఆర్డినేటర్లుగా నియమకంలో భాగంగా కేంద్ర కాంగ్రెస్ అధిష్ఠానం బాపట్ల పార్లమెంటుకు కోఆర్డినేటర్ గా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం నీ నియమిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం ని అభినందిస్తూ మాజీ కేంద్ర మంత్రివర్యులు జెడి శీలం,మాజీ పార్లమెంట్ సభ్యులు కనుమూరి బాపిరాజు జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీపతికి దుశ్యాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ లోని అన్ని నియోజక వర్గాలకు,మండల కమిటీలు బూత్ కమిటీలు ఈనెల 20వ తేదీ లోపల పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఎప్పటికప్పుడు దీనిని పర్యవేక్షిస్తుందన్నారు. ఈ కోఆర్డినేటర్ గా నియమెకానికి కారకులైన పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కి,మాజీ కేంద్ర మంత్రివర్యులు జెడి శీలం కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎంపీ మాణిక్యం ఠాకూర్‌కిఅఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ కొప్పుల రాజుకి,వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి కి ధన్యవాదాలు తెలియజేశారు . జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో నుండి వెళ్లిపోయిన వారికి పక్క పార్టీలో ఇబ్బంది పడుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ నుండి ఆహ్వానం పలుకుతూ కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఈ సందర్భంగా శ్రీపతి పత్రికా ముఖంగా ఆహ్వానం పలికారు.

జగన్ననకు చెబుదాం కోటి సంతకాల సేకరణలో ప్రజలు భాగస్వాములు కండి

విశాలాంధ్ర-దర్శి : అంగన్ వాడీలకు వేతనాలు పెంచాలని, పండుగలైన క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి కూడా సమ్మె కేంద్రాలలోనే జరుపు కుంటున్నామని దీనికి ముఖ్యమంత్రి కారణమని, వేతనాలు పెంచి సమ్మెని పరిష్కరించాలని అంగన్ వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.తిరప తమ్మ, ఆర్.అజిత కోరారు. డివైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఎమ్మెల్యే లకు నెలకు 2.5 లక్షలు ఇస్తూ అంగన్ వాడీలకు రూ.11,500 ఇవ్వడం అన్యాయమని ఎస్మా ఇళ్ళకు నోటీసులు ఇచ్చి తొలగిస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడం దారుణం అని అంగన్ వాడీల పోరాటాన్ని చూసి అన్ని ఉద్యోగ,కార్మిక, ఉపాధ్యాయ, యువజన, విద్యార్థి సంఘాలు స్ఫూర్తి పొందాయని అండగా నిలబడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలమ్మ, నాగమణి, సుజాత, నరసమ్మ, జయమ్మ, చైతన్య భారతి, లక్ష్మీ, మల్లేశ్వరి వెంకటరమణదేవి బాయి పాల్గొన్నారు. సిఐటియు , రైతు డి వై ఎఫ్ ఐ నాయకులు సందు వెంకటేశ్వరరావు కె.వి పిచ్చయ్య, తాండవ రంగారావు, నాగేశ్వరరావు, రంగనాయకులు, నారాయణ పాల్గొని మద్దతు తెలిపారు.

భూమి హక్కు చట్టం జీవో ప్రతులు దహనం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకన మిట్లలో సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూమి హక్కు చట్టం యాక్ట్ 27/2023 పతులను ఆదివారం సిపిఐ రైతు సంఘం నాయకులు కే కోటేశ్వరరావు పివి కొండయ్య మహిళా సభ్యులు భోగి మంటల్లో వేసి దహనం చేశారు ఈ జీవో ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఉందని వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ జీవో ను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొ న్నారు . సిపిఐ రైతు సంఘంనాయకులు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

రెడీమేడ్ 'సంక్రాంతి'

- గొబ్బెమ్మల నుండి దుస్తులు, పిండివంటకాల వరకు అన్నీ రెడీమేడే
- కనిపించని హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసాలు
- ఏటికేటికీ దిగజారుతున్న పండుగ శోభ

విశాలాంధ్ర-ఒంగోలు: ఒకప్పుడు పండుగ నెల రోజుల ముందే సందడి చేసే సంక్రాంతి రానురాను తన శోభను కోల్పోతుంది. అప్పటికప్పుడు రెడీమేడ్ దుస్తులతో, రెడీమేడ్ వంటకాలతో, రెడీమేడ్ రంగు కళ్లాపులతో, రెడీమేడ్ గొబ్బెమ్మలతో పండుగను ప్రజలు తూతూ మంత్రంగా వెళ్లబుచ్చుకుంటున్నారు. ఒకవైపు పెరిగిన ధరలు, మరో వైపు పండుగ పట్ల ఆకస్తిలేని కారణంగా పండుగ ఒక తంతుగా మారుతుంది.ఒకప్పుడు దాదాపు డిశంబర్ 15 నుండి పండుగ నెల పెట్టారంటూ మహిలు ఇంటి ముందు పశువల పేడతో కూడిన నీళ్లు చల్లి, రంగవల్లులతో, పూలతో ఇంటి ముందు పండుగ వాతావరణాన్ని తెప్పించేవారు.అంతే కాకుండా నెల రోజుల ముందుగానే కొత్త అల్లుళ్లు ఇంటికి అత్తమామలు వెళ్లి అల్లుడిని, కూతురుతోపాటుగా బంధువులందరినీ ఇంటికి ఆహ్వా నించేవారు. వచ్చే కొత్త అల్లుళ్ల కోసం, కూతురు కోసం, బంధు వులతో పాటుగా ఇంటిలోని ప్రతి ఒక్కరికి కొత్తదుస్తులు కొనుగోలు చేసి వాటిని దర్జీల దగ్గర ఇచ్చి ఎప్పుడు కొత్త బట్టలు ఇంటికి తీసుకువస్తారా అనే ఎదురు చూపులలో ఎంతో ఆ నందం పొందేవారు.అంతే కాకుండా ఇంటిలో పిండి వంటలు భారీ ఎత్తున చేసేవారు. రోట్లో పిండి దంచి, అరిసెల పాకం పట్టి, నేతి అరిసెలు, జంతికలు, లడ్లు, బూంది, కజ్జికాయలు,తపేళ చెక్కలు వంటివి చేసి దాదాపుగా నెలరోజుల పాటు ఇంట్లో స్టాకు ఉండేలా, బంధువు లందరికీ పంపిణీ చేసేలా భారీ ఎత్తున తయారు చేసేవారు.ఈ వంట ల తయారీలో ఇంటిలోని అందరూ తమ వంతు సహకారం అందించే వారు. అంతే కాదు చుట్టాలు కూడా బంధువుల ఇళ్లకు వస్తూ నూతన దస్తులు, బహుమంతులు,పిండివంటు తీసుకు వచ్చి సందడి చేసేవారు. ఇంటిల్లి పాది చుట్టాలతో దాదాపు పది రోజుల పాటు ఇల్లు కళకళలాడేది. కాని నేడా పరిస్థితి లేదు. కేవలం పండుగ కోసం రెండు వె చ్చించటమే గొప్ప విషయంగా మారుతుంది. బంధువుల మధ్య ఆత్మీయ అనుబంధాలు తగ్గిపోయాయి. కనీసం బంధువులు, కుటుంబ సభ్యులందరితో కలసి కనీసం ఎక్కడైనా సందాగా వెళ్లటంలేదు. ఇంటిముందు పసువుల పేడతో కాకుండా రంగులను కలిసిన నీళ్ల ను చల్లుతున్నారు. చివరికి పండు గ అలా వచ్చింది, ఇలా వెళ్లింది అన్నతీరుగా మారుతుంది.

కోర్ బిల్డింగ్ అగ్నికి ఆహుతి ... కుప్పకూలిన షెడ్డు

- 60 కోట్ల వరకు నష్టం

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని ముట్ల గంగారం గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఎస్ హెచ్ మెగా ఫుడ్ పార్క్‌లో శనివారం రాత్రి విద్యుత్ సర్క్యూట్ వలన అగ్నికి ఆహుతైంది. సుమారు 60 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లింది. ఎస్ హెచ్ మెగా ఫుడ్ పార్క్ జనరల్ మేనేజర్ బిఎస్ఎల్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏరియాలో 60 ఎకరాలు భూమిని కొనుగోలు చేసి అందులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఎస్సీ హెచ్ మెగా ఫుడ్ పార్కు కోర్ బిల్డింగును షెడ్ను 2019లో సుమారు 200 కోట్ల రూపాయల పెట్టుబడులతో నిర్మించి ఈ మెగా ఫుడ్ 2019లో ప్రారంభించి అప్పటినుండి ఇప్పటివరకు ప్రొడక్ట్ తయారు చేస్తున్నామని ఆంధ్రలో ఇలాంటి మెగా కోర్ఫుడ్ మరొకటి లేదని రోజులు వారిగానే ఈ మెగా ఫుడ్ పార్కులో పనిచేసే సిబ్బంది శనివారం సాయంత్రం ఐదున్నర గంటలకు బయటికి వచ్చారని ఏడు గంటల సమయంలో షెడ్డు నుండి కాలిన వాసన పొగ బయటకు రావడంతో సిబ్బంది గమనించి వెంటనే అప్రమతమై ఫోన్లు ద్వారా తెలియపరచడం జరిగిందని అప్పటికే కోర్ బిల్డింగ్ షెడ్డు పూర్తిగా ఖాళీ షెడ్ కొంత భాగం నేలమట్టం అయిందని ఈ కోర్ ఫుడ్ షెడ్డులో మూడు రకాల ఫుడ్ తయారు చేయడం జరుగుతుందని అందులో 1.చికెన్ 2. మటను 3. కోడిగుడ్లు సంబంధించిన ఫుడ్ ఐటమ్ తయారు చేయడం జరుగుతుందని అందులో ప్రథమంగా కోడిగుడ్లలో తెల్ల సోనా పచ్చ సోనా వేరువేరుగా ప్యాకింగ్ యూనిట్ జరుగుతుందని ఈ ఫుడ్‌ను ఇతర దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రమాదం జరగడం వలన సుమారు 60 కోట్ల వరకు నష్టం జరిగిందని తెలిపారు ఎర్రగొండపాలెం ఉన్న అగ్నిమాపక దళం వారు వచ్చి మంటలు ఆరపేరని తెలియజేశారు.

చేనేత బిడ్డను ఆశీర్వదించండి

విశాలాంధ్ర - చీరాల : జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ తరపున రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చేనేత బిడ్డను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని శీలం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ కార్యాలయంలో శీలం వెంకటేశ్వర్లు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పోటీ చేయబోయే 35 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను 8 మంది ఎంపి అభ్యర్థుల తొలి జాబితాను జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున ప్రకటించారన్నారు.జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా శీలం వెంకటేశ్వర్లుని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా వేణుగోపాల్ ని నియమిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున గుంటూరు పార్టీ ఆఫీసులో అధికారికంగా ప్రకటించారన్నారు.రాబోయే ఎన్నికల్లో జేసిఐ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తానని చీరాలలో అత్యధికంగా ఓట్లు కలిగిన ఎస్ సి ఎస్ టీ,బీసీలు చేనేత బిడ్డను ఆశీర్వదించాలని కోరారు.

భూముల కబ్జా కోసమే భూ యాజమాన్య హక్కుల చట్టం

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్ వైసీపీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ హక్కుల చట్టం భూముల కబ్జా కోసమే ఈ చట్టం తీసుకుని వచ్చారని వెంటనే రద్దు చేయా లని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్ వద్ద జరిగిన భోగిమంటల్లో చట్టం ప్రతులను మంటల్లో దహనం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కు చట్టం రాజకీయ నాయకులకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూ లంగా ఉందని ఈ చట్టం వల్ల ప్రజలకు అన్యాయం జరుగు తుందన్నారు. భూ యాజ మాన్య హక్కులను నిర్ధారించ దానికి ఆర్డిఓ, జాయిన్ కలెక్టర్, కోర్టులు పనిచేస్తున్నా యని గుర్తు చేశారు. తాలూకా జిల్లా స్థాయిలో సివిల్ కోర్టులు సైతం ఉన్నాయన్నారు అలాంటప్పుడు ప్రత్యేక చట్టం ద్వారా ల్యాండ్ టైటిల్ నిర్ణయించడానికి రెవె న్యూ అధికారులను నియ మించడం కేవలం పేద ప్రజల వ్యవసాయ భూములను అధికా రంలో ఉన్న పెద్దలు కబ్జా చేయడానికి అన్నారు. ఇలాంటి చట్టాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ స్థానాలకి కీలకంగా ఉంటాయ న్నారు అలాంటి న్యాయ స్థానాలను పక్కనపెట్టి ల్యాండ్ టైటిల్‌కి ఒక రెవెన్యూ అధికా రిని జిల్లా స్థాయిలో నియమిస్తే సామాన్య ప్రజల ఆస్తులను భద్రత లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జీపీ రామారావు, బి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మో హన్, ఏఐవైఎఫ్ జిల్లా నాయ కులు సుబ్బారావు, కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాసర,అశోక్, రత్తయ్య, ఐజాక్, సామేలు, ఖాసీం అలీ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్, మీరావలి పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు గ్రామంలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఉభయ ప్రకాశం జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ఆదివారం కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ పోటీలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడల్లో పాల్గొన్నాలన్నారు సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం మురళీకృష్ణ జడ్పీటీసి ఏడుకొండలు వైకాపా మండల కన్వీనర్ ఎం శంకర్ రెడ్డి మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు పెద్ద వెంకయ్య గోనుగుంట్ల శ్రీనివాసులు వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసీపీ కీడు తొలగాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు భోగి పండుగ సందర్భంగా గిద్దలూరు పట్టణంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జగన్‌రెడ్డి పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరంకుశ విధానాలతో విడుదల చేసిన ప్రజా వ్యతిరేఖ జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు.